# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | ■ 11 పేజీలు


## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపు

11



## కోనేరు కోనప్పా..

■ కోనప్పకు కోపం వచ్చిందా ■ ఆర్ఎస్ ప్రవీణ్ బీఆర్ఎస్‌లో చేరాక కారు దిగేసిన కోనప్ప
■ లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లోకి ■ ఇటీవల కాంగ్రెస్‌తో కూడా టచ్ మీ నాట్
■ కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్సీ దండే విఠల్ రాకతో కోనప్పకు ప్రాధాన్యం తగ్గిందా?
■ నామ మాత్రంగా మిగిలానని ఫీలింగ్ ■ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తారని ప్రచారం
■ ఎన్నికలొస్తే స్వతంత్రంగా బరిలో నిలస్తానంటూ కామెంట్స్ ■ అధికారపార్టీలో కలకలం

# ఏమైందప్పా..?


8లో

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో కోనేరు కోనప్ప స్టైలే వేరు. పార్టీ ఏదైనా డోంట్ కేర్ జనంలో పర్సనల్ ఇమేజ్ పెంచుకోవడమే మన స్టైల్ అన్నట్టుగా ఉంటారట ఆయన. 2004లో మొదటిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారాయన. 2014లో బీఎస్పీ తరపున గెలిచి ఆతర్వాత రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ పంచన చేరారు. అదే పార్టీ నుంచి 2018 ఎన్నికల్లో విజయం సాధించారు కోనప్ప. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి చేతిలో ఓటమిని చవిచూశారు. తన ఓటమికి కారణం అయిన ప్రవీణ్ కుమార్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడాన్ని నిరసిస్తూ కారు దిగారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారాయన. చేరడం వరకు ఓకేగానీ ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఓటమి తర్వాత కాంగ్రెస్‌తో కూడా టచ్ మీ నాట్ అన్నట్టుగా ఉంటున్నారట. అప్పటి నుంచి మళ్లీ కండువా మార్చేస్తారా..అనే ఊహగానాలు నడుస్తూనే ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్‌లో కోనప్పకు తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందని అంటున్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, సిర్పూర్ నియోజకవర్గం నాయకుడు దండే విఠల్, హస్తం పార్టీలో చేరారు. ఇక అప్పటి నుంచి సిర్పూర్‌లో తన ప్రాధాన్యత తగ్గిపోయినట్టు ఫీలవుతున్నారట కోనప్ప. ఎమ్మెల్సీకి అధికారిక ప్రోటోకాల్, నియోజకవర్గ ఇన్‌చార్జీ ప్రొటోకాల్ ఉండగా తాను మాత్రం నామ మాత్రంగా మిగిలిపోయానని కోనప్ప ఫీలవుతున్నట్టు తెలుస్తోంది.తాను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కష్టపడి సాధించిన బ్రిడ్జి నిర్మాణ అనుమతులు, రోడ్ల నిర్మాణాలను ప్రస్తుతం పెత్తనం చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు రద్దు చేయించారంటూ సంచలన ఆరోపణలు చేశారాయన. ఈ క్రమంలోనే ఎన్నికలొస్తే స్వతంత్రంగా బరిలో నిలస్తానంటూ చేసిన కామెంట్స్ అధికార పార్టీలో కలకలం రేపుతున్నాయి. తాడోపేడో తేల్చుకోవడం కోసం మాట్లాడారా లేక పార్టీలో ఉండకూడదని డిసైడ్ అయ్యారా అనే చర్చ జరుగుతోంది.



## అదిగో అడుగు..
## ఇదిగో పులి..!



### గోపాల్‌నగర్ శివారులో పులి

బెల్లంపల్లి అటవీ డివిజన్ పరిధిలోనే పక్షం రోజులుగా పెద్దపులి సంచరిస్తోంది. బెల్లంపల్లి మండలం కన్నాల అటవీ ప్రాంతం, కాసిపేట, తాండూర్ మండలం అంకుశం, మాధారం, రెబ్బెన మండలం పులిమడుగు గ్రామాల శివారులో ఉన్న అటవీ ప్రాంతాల మీదుగా తాండూర్ మండలానికి చేరుకుంది. మండలంలోని గోపాలనగర్ పరిసరాల్లో ఉన్న ఓ మంచినీటి బావివద్ద శనివారం పులి అడుగులను గ్రామస్తులు గుర్తించారు.

- వివరాలు5లో

## 17ఏళ్ల కల..
## నెరవేరిన వేళ

హైకోర్టు ఉత్తర్వులతో కాంట్రాక్ట్ టీచర్ కొలువులు




2008-డీఎస్సీ బీఎడ్ అభ్యర్థుల న్యాయ పోరాటం ఫలించింది. ఎట్టకేలకు కాంట్రాక్ట్ కొలువు దక్కింది. రెండు, మూడు నెలల క్రితం అభ్యర్థుల సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారులు పరిశీలించిన విషయం తెలిసిందే. ప్రక్రియ పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుంచి వీరికి పోస్టింగ్ విషయంలో గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో జాప్యం అయింది. దీంతో సదరు అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఈ నెల 17వ తేదీలోగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించింది. దీంతో విద్యాశాఖ అధికారులు ఆగమేఘాల మీద నియామక ప్రక్రియ చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 74 మందికి ప్రయోజనం చేకురింది.

■ డీఎస్సీ-2008 అభ్యర్థులకు పోస్టింగ్
■ అభ్యర్థుల్లో ఆనందోత్సాహాలు
■ ఆదిలాబాద్‌లో జిల్లాలో 10 మందికి ప్రయోజనం
■ మంచిర్యాల జిల్లాలో 12 మందిరి కౌన్సెలింగ్
■ ఆసిఫాబాద్ జిల్లాలో 30 మంది ఎంపిక..

- లోపలి పేజీల్లో

11

## నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరట..
# ఫేక్ ఎఫ్‌బీ అకౌంట్




జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

- అప్రమత్తమైన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..
- తన పేరుతో ఉన్న ఎఫ్‌బీని నమ్మవద్దని మెసేజ్ చేసిన జిల్లా కలెక్టర్

సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇంతకాలం పోలీసు అధికారులను టార్గెట్ చేసిన చోరులు.. తాజాగా జిల్లా కలెక్టర్లను ఎంచుకున్నారు. నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్స్ ఓపెన్ చేసి డబ్బులు పంపాలంటూ రిక్వెస్టులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. అయితే కలెక్టర్ తన పేరుతో ఉన్న నకిలీ ఫేస్ బుక్ ఖాతాలను నమ్మవద్దని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో కొందరు నకిలీ ఫేస్ బుక్ ఖాతాలను సృష్టించారని, ఆ ఫేస్‌బుక్ ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పేరుతో, ఫొటోలతో ఉన్న ఫేస్ బుక్ ఖాతాలు నకిలీవని, ఈ నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

## మైసమ్మకు పూజలు..
# మొక్కులు

■ భారీగా తరలివచ్చిన ఆదివాసీలు
■ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు
■ మైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా
■ నేటి దర్బార్‌తో ముగియనున్న జాతర



వివరాలు 5లో

బొక్కలగుట్ట శివారులోని గాంధారీ మైసమ్మ జాతరకు రెండో రోజు శనివారం భక్తులు పోటెత్తారు. సాయంత్రం సదర్ భీమన్న వద్ద దేవతామూర్తులకు ఆదివాసీ గిరిజనుల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి దేవతామూర్తులను జాతర జరిగే గాంధారీ ఖిల్లా దిగువ భాగంలోనికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మైసమ్మ అమ్మవారికి పవిత్ర నదీ జలాలతో శుద్ధిచేసి పట్నాలు వేశారు. అర్ధరాత్రి పెద్దపూజ నిర్వహించారు.

# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణా తరగతుల్లో పీఓలు, ఏపీఓలకు పలు సూచనలు, సలహాలు చేసిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**






**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్-అదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మొదటి విడత శిక్షణా తరగతులలో జిల్లా పాలనాధికారి పాల్గొని మాట్లాడుతూ నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు 220 మంది, జోనల్ ఆఫీసర్లు 9 మంది ని కేటాయించడం జరిగిందనీ అన్నారు. శిక్షణ తరగతులను శ్రద్ధగావిని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలనీ ఇదివరకు నిర్వహించిన ఎన్నికల మాదిరిగానే ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. 27 వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్‌కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26 వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్‌లో పొందుపర్చబడిన మెటీరియల్ మొత్తం ఉందా, లేదా అన్నది జాగ్రత్తగా చూసుకోవాలని, పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనం లోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమ నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఉండాలని, డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదేనని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్ లో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓలు, ఏ.పీ.ఓ లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు రాజేశ్వర్, జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. రెండవ విడత శిక్షణా తరగతులు ఈ నెల 21 వ తేదిన నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణలో పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, తహసిల్దార్ శ్రీనివాస్, రామిరెడ్డి, సూపరెన్డెంట్ పంచపూల, ఆయా శాఖలకు సంబంధించి రెవెన్యు, వ్యవసాయం, ఇరిగేషన్ పీ.ఓలు, ఏ.పీ.ఓలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో పట్టపగలే రెచ్చిపోయిన దొంగలు



**నిర్మల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

పట్టపగలే దొంగతనం జరిగిన ఘటన నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. బాధితుడు వివరాల మేరకు మంచిర్యాల చౌరస్తా ఏరియాలోని ఓ బేకరీ దగ్గర జంగయ్య అనే వ్యక్తి వెళుండగా అతని వద్ద నుండి గుర్తు తెలియని వ్యక్తి కవర్ లాక్కొని వెళ్లిపోయాడని.. అందులో రూ.50వేలు ఉన్నాయని తెలిపాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి కేసు నమోదు చేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కోటపల్లి

# ఆశ్రమ విద్యార్థిని ఎంపిక

**కోటపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కోటపల్లి గిరిజన బాలకల ఆశ్రమ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పారిపెల్లి సుప్రియ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్‌త్రో విభాగంలో ప్రతిభకనబరచిన సుప్రియ ఈ నెల18,19 తేదీలలో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగ నున్న రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో పాల్గొంటుందని వివరించారు. రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక అయిన విద్యార్థిని పాఠశాల హెచ్‌ఎంతో పాటు పీఎస్ హెచ్ఎం మధునయ్య, ఉపాధ్యాయులు లావణ్య, పీడీ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.




# కేసీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్న ముక్రా (కె) సర్పంచ్

## మనువడికి బీఆర్ఎస్ అధినేత పేరు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ముక్రా కే మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి సుభాష్.. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని తమ మనువడికి కేసీఆర్‌గా నామకరణం చేశారు. ముక్రా కే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలిపిన కేసీఆర్‌కి సదా రుణపడి ఉంటామన్నారు. కేసీఆర్‌తోనే తమ గ్రామం దేశంలోనే అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితోనే తమ గ్రామానికి జాతీయ స్థాయిలో 5 అవార్డులు వచ్చాయని తెలిపారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని చెప్పారు. అందుకే తమ పిల్లలు గాడ్గే వైష్ణవి-ధీరజ్‌కి జన్మించిన కొడుకుకు కేసీఆర్‌గా నామకరణం చేశామన్నారు. జన్మంతా కేసీఆర్ వెంటే ఉంటామని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామని గాడ్గే మీనాక్షి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ నెల తనిఖీలలో భాగంగా శనివారం స్థానిక శాంతినగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పలువురు ప్రధాన పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. గోదాములలో ఈవీఎంలు సరిగా ఉన్నాయా లేదా ఏదైనా సమస్యలు తలెత్తాయా అన్న కోణంలో తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాముల వద్ద ఉన్న భద్రతా సిబ్బందితో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం తనిఖీ రిజిష్టర్‌లలో సంతకం చేశారు. కలెక్టర్ వెంట సూపరెండెంట్ పంచపూల, సిబ్బంది దేవరాజ్, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీకి ప్రత్యేక శిబిరాలు



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం / ఆపైన తప్పనిసరిగా ఉండాలని, యు.డి.ఐ.డి. కార్డు / కార్డు నమోదు రశీదు నకలు ప్రతి, సదరం వైద్య ధృవపత్రము / జిల్లా మెడికల్ బోర్డు / అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి, ఆధార్ కార్డు, కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశిల్దార్చే పొందిన ఆదాయ ధృవపత్రము దరఖాస్తుదారుని వయస్సు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండకూడదని, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం? వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపుకు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యు.డి.ఐ.డి. కార్డు ఉండాలని, లేని వారుhttps://www.swavlambancard.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలని తెలిపారు. గత 3 సం॥ల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగదని తెలిపారు. ఇతర వివరాలకు 6300556075, 8688531109 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.





### శిక్షణలో నేర్చుకున్న అంశాలను

# నిబంధనలకు లోబడి అనుసరించాలి

### మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్ట భద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థ వంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బందికి అందిస్తున్న శిక్షణ ముఖ్యమైదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులకు అందిస్తున్న శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.చా. తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బ్యాక్స్ లో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పి.ఓ.లు, ఎ.పి.ఓ.లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవా లని, చెక్ లిస్ట్‌లో పొందుపర్చబడిన మెటీరియల్ మొత్తం ఉందా, లేదా అన్నది జాగ్రత్తగా చూసుకోవాలని, పోలింగ్ సామగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమ నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. 27వ తేదీన ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సును పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్కు, అక్కడి నుండి కరీంనగర్‌కు తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉ ల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి మండల అధికారులు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ, ఎన్నికల పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్ పాల్గొన్నారు.

---

### త్వరలోనే సీసీఐ ఆధ్వర్యంలో

## పత్తి కొనుగోళ్లు ప్రారంభం

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

గత వారం రోజులుగా రైల్ టెల్ సర్వర్లలో ఇబ్బందులతో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు దేశవ్యాప్తంగా ఆగిపోయాయని, రెండు మూడు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం కనుగొని పత్తి కొనుగోళ్లను పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. పత్తి రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దళారులను నమ్మి మోసపోవద్దని, మహారాష్ట్రలో కూడా తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని రైతులకు కాటన్ కార్పొరేషన్ అధికారులు అండగా నిలుస్తారని తెలిపారు.

### హలో బంజారా..

## ఛలో బాసరకు ఏర్పాట్లు పూర్తి

**ముథోల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

శ్రీ సంత్ సేవలాల్ మహరాజ్ 286 జయంతి ఉత్సవాల్లో భాగంగా బాసరలోని గోదావరి నది ఒడ్డునగల క్రికెట్ మైదానంలో భారీ బహి రంగ సభ నిర్వహిస్తున్నట్లు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ విశ్వనాథ్ తెలిపారు. జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరవుతున్నట్లు వెల్లడించారు.

---

## ఎడ్‌బిడ్ గ్రామంలో ముగిసిన మల్లన్న జాతర

### అగ్ని గుండంలో నిప్పు రవ్వలపై నుంచి నడిచిన 850 మంది భక్తులు



**ముథోల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మండలం ఎడ్‌బిడ్ గ్రామంలో గల మల్లన్న దేవునిజాతర ఈ నెల 11న ప్రారంభమైన జాతర శనివారం నాటికి అంబలి కుండా ఇంటికి తేవడంతో ముగిసింది. ముగింపు సందర్భంగా భక్తులు తరలి వచ్చి మల్లన్నదేవున్నిదర్శించుకున్నారు. అనంతరం మహిళ భక్తులు జాతర ముగింపు సందర్భంగా గాజులు కొనుగోలు చేశారు.మల్లన్న జాతరలో గాజులు కొనుగోలు చేయడం ద్వార ఇంటి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకం.అంతే కాకుండా సోమవారం అర్ధ రాత్రి దాటిన అనంతరం ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండా ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. మొక్కిన మొక్కులు నెరవేరాలని కొందరు కోరిన కోరికలు తీరాయని మరి కొందరు భక్తులు దగ దగ మండే నిప్పు రవ్వల పై నుండి సుమారు 850 మందికిపైగా భక్తులు అగ్నిగుండం లోంచి నడిచారు. స్వామి వారిపై భక్తి, విశ్వాసంతో అగ్నిగుండంలో నుంచి నడవడం ఆనావాయితీగా వస్తుందని, తమకు ఎటువంటి ఆపదలు రావాని గ్రామస్తులు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు, కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ మల్లేష్ నేతృత్వంలో ఎస్సై సంజీవ్, అశోక్, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో భారీ బందోబస్తును నిర్వహించారు.

---

## పదోతరగతి ఫలితాల్లో టాప్ 10లో ఉండాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో టాప్ 10లో మన జిల్లా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిల్లలను ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం సబ్జెక్టుల వారీగా ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం కృషి చేయాలన్నారు. పిల్లలు వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉత్తమ ఫలితాలు సాధించేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు.



---



### జాతీయ లోక్ అదాలత్‌ను

## విజయవంతం చేయండి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మార్చి 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రానున్న లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. న్యాయమూర్తులు ప్రమీల జైన్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏఎస్పీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఇచ్చోడ, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ముఖరా (బి) గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు అఖండ హరినామ సప్త కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పలికారు. ఈనెల 23 వరకు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రతీ ఆరు గంటలకు అన్నదానం, రాత్రి 8 గంటల నుంచి పది గంటల వరకు హరిభక్త పారాయణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థిని ఆత్మహత్య

**నిర్మల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ పోచారం ఐటీ కారిడార్ పీఎస్ పరిధిలో నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బామ్ని గ్రామానికి చెందిన అంకిత ఎస్సీ కార్పొరేషన్‌లో ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకుంటోంది. శుక్రవారం హాస్టల్లోని గదిలో ఉరేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

---

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్‌లో మృతి చెందిన మల్లేశ్ పార్ధివ దేహం



**జన్నారం, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన దుర్గం మల్లేశ్ ఇటీవలే ఓమన్ దేశంలో గుండెపోటుతో మృతి చెందిన మృతదేహం శనివారం సాయంత్రం స్వగ్రామానికి చేరుకుంది. దీంతో కవ్వాల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతని మృతదేహం చూసి గ్రామంలోని వారందరూ కన్నీరు పెట్టుకున్నారు. ఆ గల్ఫ్ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ నెల2న ఓమన్ రాజధాని సలల్ల పట్టణంలో విధి నిర్వహణలో అకస్మాతుగా గుండెపోటు రావడంతో జన్నారం మండలానికి చెందిన కావ్వాల్ గ్రామా వాసి దుర్గం మల్లేష్ (43) మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే మల్లేష్ కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పాలాజి శ్రీనివాస్, అమరగొండ తిరుపతిలు ఇండియన్ కౌన్సిలేట్‌కు తెలియపరచి అవసరమైన డాక్యుమెంట్స్ సమర్పించి కంపెనీతో పాటు ఇండియన్ కౌన్సిలేట్ సహకారంతో మల్లేష్ డెడ్ బాడీ తెప్పించేందుకు కృషి చేశారు. ఎట్టకేలకు డెడ్ బాడి శనివారం మధ్యాహ్నం స్వగ్రామానికి చేరుకుం ది. మల్లేష్ పార్థివదేహం స్వదే శానికి రాగానే, విమానాశ్ర యం నుండి స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు మంద భీమ్‌రెడ్డి ప్రభుత్వ ఉచిత అంబులెన్స్ సౌకర్యం అందించేందుకు సహాయపడ్డారు. ప్రవాస జీవితంలో ఏ భారతీయుడు ఇబ్బందులకు గురైతే, అతనికి సహాయం చేసేందుకు ఈ సంస్థ ఎప్పుడూ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు కల్లెడ భూమన్న తెలిపారు. మల్లేష్ మృతదేహానికి నివాళులర్పించారు.



## వేధింపులకు గురిచేస్తే సమాచారమివ్వండి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** యువతులు, మహిళలను వేధింపులకు గురిచేస్తే షీటీంకు ఫిర్యాదు చేయాలని పీటీం ఇన్చార్జి సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల వసతి గృహంలో కొనసాగుతున్న భీంపూర్, మావల మండల కేజీబీవీ విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి పోకిరీలు వేధిస్తే డయల్ 100కు సమాచారమివ్వాలన్నారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని, అలాగే కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోక్సో, బాల్య వివాహ, ఇతర చట్టాలను వివరించారు. ఇందులో డీఈవో టి.ప్రణీత, పాఠశాలల ప్రత్యేకాధికారులు సీహెచ్.రజనీ, సువర్ణ, సీఆర్టీలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని బస్ స్టేషన్‌లో పక్క స్థలం, ఖాళీ ప్రదేశాల్లో వ్యాపారాల నిర్వహణకు సంబంధించి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ కల్పన ప్రకటనలో పేర్కొన్నారు. ఆక్షన్, మ్యానువల్ టెండర్ల విధానాల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్, గుడిహత్నూర్, జైనథ్, ఇచ్చోడ బస్‌స్టేషన్‌లో మొత్తం 19 స్థలాలకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు ఈనెల 19 వరకు డిపో మేనేజర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 20న మధ్యాహ్నం 2గంటల వరకు రీజియన్ కార్యాలయంలో సమర్పించవచ్చని, అదే రోజు 3గంటల వరకు టెండర్లు ఫైనల్ అవుతాయని పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తలమడుగు, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ హోమం, యజ్ఞం నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజలు చేసి ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో కాటిపెల్లి వసంత్ రెడ్డి, పిడుగు సంజీవరెడ్డి, వెంకటేశ్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళల ముద్ర

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** నేటితరం మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్నిరంగాల్లో రాణిస్తూ తమదైన ముద్ర వేస్తున్నారని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ అన్నారు. కై రిగూడ ఓసీపీ వద్ద శనివారం మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు పదోన్నతులు, వివిధ హోదాల ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. సింగరేణిలో ఉద్యోగాలు, పదోన్నతుల కాలపరిమితి గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిలో మొత్తం 16 డిజిగ్నేషన్‌లతో ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మద్దూర్లు ఎంచుకున్న డిజిగ్నేషన్లకు అనుగుణంగా వారికి శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపిస్తామన్నారు. కౌన్సెలింగ్‌లో ఆసక్తితో దరఖాస్తు చేసుకున్న మహిళా ఉద్యోగులు ప్రస్తుతం ఎంవీటీసీలో పంపు, కన్వేయర్ ఆపరేటర్ శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జన్నారంలో 40 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

**జన్నారం, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** జన్నారం మండల కేంద్రంలో 40 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ కుల సంఘాల అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయం ఏర్పాటు చేయుటకు 40 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు. మండల సమీపంలోని కడెం దస్తురాబాద్ దండేపల్లి లోని అనేక గ్రామాలకు కేంద్రముగా ఉన్నందున మరియు ఈ మండలాలలో ఎక్కువ మంది గిరిజన దళిత వెనుకబడిన కులాల పేద ప్రజలు ఎక్కువగా ఉంటూ తమ వైద్యం కొరకు 60



కిలోమీటర్ల పైబడి దూరాన గల మంచిర్యాల్ జగిత్యాల్ నిర్మల్ మరియు ఆదిలాబాద్ కు వ్యయ ప్రయాసలకు ఓర్చ వెళుతున్నారన్నారు. ఇక్కడ కమ్యూనిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయడం వలన సుమారు లక్షమంది ప్రజలు వైద్య సదుపాయం పొందే వీలుందన్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, పార్లమెంటు సభ్యుడు జిల్లా ఇన్చార్జి మంత్రి వెంటనే స్పందించి ప్రజల ఆకాంక్షల కణుగునంగా 40 పడకల కమ్యూనిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ శ్రీ రామోజు కొండయ్య కో కన్వీనర్ కోదూరి చంద్రయ్య ఆడేపు లక్ష్మీనారాయణ కదార్ల నరసయ్య మూల భాస్కర్ గౌడ్ కుంట మహేష్ అడ్డగూరి భూమన్న కోడి జుట్టు రాజయ్య కస్తూరి నాగేశ్వర్ మురళీ శ్రీరామల భూమా చారి ఒల్లాల నర్సాగౌడ్ కస్తులాపురి నాగేందర్ ఐలవేణి రవి నాయిని లచ్చన్న మంత్రిపల్లి శేఖర్ రాచకొండ రాజేష్ గొల్లపల్లి వెంకటరమణ శ్రీరాముల భూమా చారి ఆంద్రా పురుషోత్తం పాల్గొన్నారు.

# దొంగతనాలు చేసిన వ్యక్తి అరెస్టు



**జల్సాల కోసం చోరీలు**
**మూడు బైక్‌లు స్వాధీనం..**
**నిందితుడు అరెస్టు**
**రిమాండ్‌కు తరలింపు**

**సారంగాపూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** మండలంలోని చించోలి(బి) ఎక్స్ రోడ్డువద్ద ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కి చెందిన ముప్కాల రాకేష్ రెడ్డి గతంలో వైన్స్ షాప్స్ లో ధాబా పనిచేస్తూ ఉండే వాడు కొన్ని రోజుల నుండి పని మానేసి మద్యంనికి అలవాటు పడి జల్సాలకు డబ్బుల కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని, 3 నెలల క్రితం నిర్మల్ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలు కి వెళ్లి తిరిగి వచ్చినాడు.మరల అతని బుద్ధి మారకుండా బైక్ చోరీలకు పాల్పడుతున్నాడు.ఈ నెల 12 బుధవారం సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో సిబి షెయిన్ బైక్ దొంగతనం చేయగా, కేసు నమోదు చేసి పోలీస్ లు దర్యాప్తు చేపట్టాగా శనివారం నిందితుడు ముప్కాల రాకేష్ రెడ్డి చించొలి రోడ్డు వద్ద బైక్‌తో సహా పట్టు బడ్డాడు.అనంతరం నిందితుడిని విచారించగా, అతడు నిజామాబాదు ముప్కాల్ మండలంలో, నిర్మల్ వెంకటాపూర్ లో కూడా 2 బైక్ లు చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడు. 2 రోజుల క్రితం నిర్మల్ టౌన్ లో ఒక బైక్ మెకానిక్ షాప్ తాళాలు పగలగొట్టి అందులో గల బ్యాటరీ సామాను దొంగలించినట్టు తెలిసింది.నిందితుడిని అరెస్ట్ చేసి రూ.లక్ష 45 వేల విలువగల 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని జైలు తరలించినట్లు సీఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుల్స్ ఆకాష్, లింగరం, వినీల్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రెడ్డి ఐక్య వేదిక యూత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సవీన్ రెడ్డి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** రెడ్డి ఐక్య వేదిక యూత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఆదిలాబాద్ పట్టణానికి చెందిన గోమత సేవ సమితి సభ్యుడు, గోపిడి నవీన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాతం శివ ప్రసాద్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూన్నారని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. దింతో సవిన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూతనను రెడ్డి రాష్ట్ర ఐక్యవేదిక యూత్ ప్రచార కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాతం శివప్రసాద్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# అడవికి నిప్పు వన్యప్రాణులకు ముప్పు

**సిర్పూర్ (టి), ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** అటవీ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం ద్వారా వన్యప్రాణులకు ముప్పు పొంచి ఉంటుందని ఎఫ్ఎస్ఎస్ఐ మోహన్ రావు అన్నారు. సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని మేడిపల్లి, చిన్న మాలిని గ్రామాల్లో పెద్దపులి దాడుల్లో మరణించిన పశువుల యజమా నులకు శనివారం పరిహారం చెక్కులు అందించారు. ఆయా గ్రామాల్లో పర్యటించి అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవులను ఆనుకుని ఉన్న గ్రామాల్లోని ప్రజలు వేసవిలో తునికాకు, ఇప్పపువ్వుల సేకరణ కోసం అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టొద్దని



సూచించారు. చిన్నమాలిని గ్రామానికి చెందిన సుర్పం గన్నుకు రూ.22వేలు, సుర్పం జంగుకు రూ.27వేలు, మేడిపల్లి గ్రామానికి చెందిన సీడాం భీంరావుకు రూ.12వేల విలువైన చెక్కులు అందించారు.

## ఘనంగా సేవలాల్ జయంతి



**ముథోల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** మండలంలోని విట్టోలి తాండ,రాజు తాండ,చింతకుంటా తాండ, తరోడా తాండ, ఎడ్‌బిడ్ తాండ, తదితర గ్రామాలలో శనివారం బంజారాల ఆరాధ్య సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఎడ్ బిడ్ తండాలో ర్యాలీ చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బంజారాల కుల పెద్దలు, తాండ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

### చేపల మార్కెట్ సమస్యలు తీర్చాలని

## కలెక్టర్‌కు చిన్నారి వినతి



**నిర్మల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** నిర్మల్ పట్టణంలోని మదీనా కాలనీలో గల చేపల మార్కెట్ వలన ఎదురవుతున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌కు ఏడవ తరగతి చదువుతున్న నూనెల సాయి సహస్ర వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధాన రోడ్డుపై చేపల విక్రయాలు కొనసాగుతున్నడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. రూ. 50 లక్షలు వెచ్చించి నిర్మించిన కొత్త చేపల మార్కెట్ నిరుపయోగంగా ఉండడం శోచనీయమన్నారు.

## నేడు ఆయుర్వేద శిబిరం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా మాతా రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం గోలేటి టౌన్‌షిప్‌లోని సీఈఆర్ క్లబ్ ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి తిరుపతి తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### భక్తి శ్రద్ధలతో గాంధారీ

# మైసమ్మకు పూజలు.. మొక్కులు

- భారీగా తరలివచ్చిన ఆదివాసీలు
- దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు
- తల్లిని దర్శించుకున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా
- నేటి దర్బార్‌తో ముగియనున్న జాతర



**మందమర్రి, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండలం బొక్కలగుట్ట శివారులోని గాంధారీ మైసమ్మ జాతరకు రెండో రోజు శనివారం భక్తులు పోటెత్తారు. సాయంత్రం సదర్ భీమన్న వద్ద దేవతామూర్తులకు ఆదివాసీ గిరిజనుల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి దేవతామూర్తులను జాతర జరిగే గాంధారీ ఖిల్లా దిగువ భాగంలోనికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పిల్లనగ్రోవి వాయిద్యాలు, లక్ష్మీ దేవర నృత్యాలు, తప్పెటగూళ్ల ఆటపాటలతో ఆదివాసీలు దేవతామూర్తులను జాతర ప్రాంగణంలోనికి తీసుకువచ్చారు. అక్కడ దేవతామూర్తులను ఉంచి ఆదివాసీ నాయకోడ్ సంప్రదాయ ఆటపాటలతో దేవతామూర్తులను ఆనందపరిచారు. అనంతరం మహిళలు ఖిల్లాపై భాగంలో కొలువుదీరిన అమ్మవారిని పవిత్ర నదీ జలాలతో శుద్ధిచేసి మైసమ్మ తల్లికి పట్నాలు వేశారు. అర్ధరాత్రి సమయంలో పెద్దపూజ నిర్వహించారు. జాతరలో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసీలతోపాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు.

**జాతరను ఘనంగా నిర్వహించాలి**

**ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్భూ గుప్తా**



జిల్లాలోని క్యాన్‌పల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్భూ గుప్తా అన్నారు. శనివారం క్యాతన్పల్లిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో ఎ.పి.ఓ. పి.వి.టి.జి. మనోహర్, ఎ.టి.డి.ఓ. పురుషోత్తం, నాయక్ పోడ్ సంఘం ప్రతినిధులతో కలిసి పాల్గొని కాలభైరవ స్వామి, మైసమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. జాతరలో పారిశుద్ధ్యం, భక్తులకు త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, వైద్య - ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి అత్యవసర వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగాసాగే విధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### గొల్లవాడ వాగుపై బ్రిడ్జి పనులను

## పరిశీలించిన ఎమ్మెల్యే



**పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామంలోని గొల్లవాడ వాగుపై నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి ప్రాంతాన్ని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ, మండల అధ్యక్షులు రాజేశ్వర్, నాగేష్, మధుకర్, రాజన్న, ఉమ్మేర బాలకృష్ణ, మహేష్, భుజంగరావు, ప్రసాద్, సంతోష్, కాంతారావు, మహేష్, సాయి కిరణ్, పురుషోత్తం పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా

**లోకేశ్వరం, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

లోకేశ్వరం ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ప్రాథమిక సహకార సంఘం సీఈఓ చిన్నయ్య శని వారం పేర్కొన్నారు. బస్తాధర రూ. 270 ఉందని అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాసు బుక్ జిరాక్స్ తీసుకరావాలని సూచించారు. రైతులు ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో ఎంపికైన క్యటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా భోజనం సదుపాయం కల్పించి ఈ రోజు 14 మందికి ఆపరేషన్ కోసం నేడు బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించిన కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనితల అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంత మందినీ ప్రోత్సహించాలని కోరారు.

# నేటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 నుండి 28వ తేదీ వరకు మరొకసారి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల నుండి 3 పద్ధతులలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి పద్ధతిలో టోల్ ఫ్రీ నెం. 040- 21111111 నంబర్ లో కుటుంబ పెద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి ప్రాథమిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ వివరాలు లేనట్లయితే పైఅధికారులకు దరఖాస్తు పంపించడం జరుగుతుందని తెలిపారు. 2వ పద్ధతిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, 3వ పద్ధతిలో ఆన్లైన్లో https://seeepcsurvey.cgg.gov.in వెబ్సైట్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూరించి సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత అధికారులు రోజువారిగా దరఖాస్తుల ప్రక్రియ పరిశీలించడం జరుగుతుందని, జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## అదిగో అడుగు..

# ఇదిగో పులి..!

### గోపాల్‌నగర్ శివారులో పులి

**తాండూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి అటవీ డివిజన్ పరిధిలోనే పక్షం రోజులుగా పెద్దపులి సంచరిస్తోంది. బెల్లంపల్లి మండలం కన్నాల అటవీ ప్రాంతం, కాసిపేట, తాండూర్ మండలం అంకుశం, మాధారం, రెబ్బెన మండలం పులి మడుగు గ్రామాల శివారులో ఉన్న అటవీ ప్రాంతాల మీదుగా తాండూర్ మండలానికి చేరుకుంది. మండలంలోని గోపాల నగర్ గ్రామ పరిసరాల్లో ఉన్న ఓ మంచినీటి బావివద్ద శనివారం పులి అడుగులను గ్రామస్తులు గుర్తించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, ఫారెస్ట్ బీట్ అధికారి గోపీకృష్ణ పరిశీ లించి ధ్రువీకరించారు. ఆకస్మింగా పులి గోపాల నగర్ వైపు వెళ్లడంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటవీ అధికారులు పులి కదలికలను పర్యవేక్షిస్తున్నారు. పులి సంచారం నేపథ్యంలో గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా పులి కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు.





## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో
# విద్యాబోధన చేయాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉట్నూరు ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జైనూర్ మండలం పానపాటర్ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్టుల జవాబు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.



# హెల్మెట్ ధరించాలి



**కుభీర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబదించిన పత్రాలు తప్పనిసరిగా ఉండేలా చూడలని బైంసా రూరల్ సిఐ నైలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సిఐ నైలు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో వాహనదారులు వాహనానికి సంబదించిన పత్రాలు తప్పనిసరిగా ఉండేలా చూడలని అన్నారు. అదే విదంగా హెల్మెట్ ధరించేలా చూడలని అన్నారు. వాహనానికి సంబదించిన ఇన్సరెన్స్,ట్రిబుల్ రైడింగ్ చేయకుండా ఉండాలని అన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. ఆయన వెంట కుబీర్ ఎస్ ఐ రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హైమాస్ట్ లైట్లు ప్రారంభం

**గుడిహత్నూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్ మండలంలోని మండల కేంద్రంలో శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మాజీ సర్పంచ్ రమేష్ జాదవ్, రవినాయక్, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులున్నారు.



# రాజయోగ సాధనతో సంతృప్తికరమైన జీవితం

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
రాజయోగ సాధనతో ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతామని హైదారాబాద్ బ్రహ్మ కుమారి ఇన్‌చార్జి శక్తి బెహన్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో ఉన్న బ్రహ్మకుమారీల భవనంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో నూతనంగా నిర్మించిన బ్రహ్మ కుమారీస్ దివ్య దర్శన నిలయ భవనాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బ్రహ్మకుమారీస్ శాఖల ప్రతినిధులు కులదీప్ దీదీ, కరీంనగర్ రీజియన్ ఇన్‌చార్జి విజయ్ బెహన్ జీ, పట్టణ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. మంచిర్యాలలో గత 30 సంవత్సరాలుగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ధార్మిక, ఆరోగ్య, రైతు స్వగౌరవ సభలు, సామాజిక ప్రగతి కోసం అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ శాఖ సేవల ద్వారా అనేక మంది వ్యక్తిగత పరివారక జీవితంలో పొత్తులను అధిగమిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవిస్తున్నట్లు వెల్లడించారు. ఆధ్యాత్మిక జీవితం ద్వార లాభాన్వితులు కావాలనే సంకల్పంతో సొంత భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సొంత భవనాన్ని నిర్మించుకోవడానికి మంచిర్యాలకు చెందిన ప్రముఖ వ్యాపారి మంగీలాల్ సొమాని స్థలాన్ని అందజేసినట్లు



తెలిపారు. ఉదయం పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి గిరిజన సోదరుల నృత్యాల ద్వారా అతిథులకు స్వాగతం పలకనున్నట్లు, కార్యక్రమంలో మంచిర్యాల ఇన్‌చార్జి రమా, కోరుట్ల ఇన్‌చార్జి రాజేశ్వరి, హైదరాబాద్ ధ్యాన ఇన్‌చార్జి నిర్మలా, పద్మ, రుచి, శ్రీవాణి, ప్రసాద్, సుధాకర్, పోషం పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

**జన్నారం, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం రేండ్లగూడ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం హర్షణీయమని ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎంపీఓ జలంధర్ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీనివాస్ నాయక్ను శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు. ఏపీవో రవీందర్, ఇంచార్జ్ ఇవోపిఆర్డి జలంధర్, చంద్రమౌళి విజయ్ కుమార్ శ్రీ పాల్, విశ్వశ్రీ సరితా శ్రీకాంత్ మధుకర్ సాగర్ భీమ్రావు ప్రసాద్ వినోద్ కుమార్ లావణ్య రమేష్, మహేష్ కంప్యూటర్ ఆపరేటర్ శివాజీ, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులున్నారు.



# కోలిండియా స్థాయి పోటీలకు ఎంపిక



**చెన్నూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన చల్లా శశివంత్ రెడ్డి కోలిండియా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 9 వరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన శశివంత్ రెడ్డి ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 22 నుంచి 25 వరకు కలకత్తాలో ప్రాక్టీస్ మ్యాచ్లు జరుగనున్నాయని, ఈ నెల 26 నుంచి డెహ్రాడూన్లో నిర్వహించనున్న కోలిండియా పబ్లిక్ సెక్టార్ పోటీలలో పాల్గొననున్నట్లు శశివంత్ రెడ్డి తెలిపారు. శనివారం జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, క్రీడాకారులు, మిత్ర బృందం సభ్యులు క్రీడాకారుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు పుట్టినిల్లయిన చెన్నూర్కు చెందిన శశివంత్రెడ్డి ఒక్కడే తెలంగాణ రాష్ట్రం నుంచి కోలిండియా పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ కుమార్ లడ్డా, పోగుల సతీశ్, పిట్టల రవి, రాము, చింతల లక్ష్మణ్, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు అజ్గర్ అలీ, రాజేశ్, పాల్గొన్నారు.

# వంద శాతం పన్ను వసూలు చేయాలి



## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం కాగజ్ నగర్ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలు ప్రక్రియ పై అధికారుల సమక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలో ఇప్పటి వరకు వసూలు చేసిన పన్ను, జారీ చేయబడిన రెడ్ నోటీసుల వివరాల పై సమా వేశంలో ఆరాతీశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యాటించి బకాయిలు ఉన్న పన్నులు వసూలు చేయాలని సూచించారు. అంతకుముందు ఈస్థాన్ మార్కెట్ లోని సాక్ష్యం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ, బాలింత మహిళాతో పాటు కిశోర బాలబాలికల నాణ్యమైన పౌష్టికాహారం ఇ వ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు అవసరమై న మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఆస్పి రేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల నిర్వహణకు నివేదికలు రూపొందించా లని అధికారులను ఆదేశించారు.

## హైదరాబాద్‌లో బామ్నికే
# యువతి ఆత్మహత్య

**లోకేశ్వరం, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**



మండలంలోని బామ్నికే గ్రామానికి చెందిన మగ్రి అంకిత (21) హైదరాబాద్‌లోని పోచారం కారిడార్ పోలీ స్టేషన్ పరిధిలోని హాస్టల్ గదిలో శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వగ్రి లక్ష్మి, రమేశ్ దంపతుల పెద్దకుమార్తె అంకిత డిగ్రీ రెండవ సంవత్సరం వరకూ చదివింది. హైదరాబాద్‌లోని పోచారం మున్సిపాలిటీ జీడిమెట్ల హూడా కార్తి కేయ కాలనీలోని వసతి గృహంలో ఉంటూ ఎస్సీ కార్పొరేషన్ సౌ జన్యంతో కొనసాగుతున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందుతోంది. శుక్రవారం కడుపులో నొప్పిరావడంతో భరించలేక గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

## వందశాతం పన్నులు
# వసూలు చేయాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వందశాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పంచాయతీల వారీగా పన్నులు వసూలు పూర్తిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణ, శానిటేషన్ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# మస్కాపూర్‌లో కబడ్డీ టోర్నమెంట్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
స్వర్గీయ రాథోడ్ రమేష్ స్మారకర్థంగా మస్కాపూర్‌లో శనివారం కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రాథోడ్ రమేష్ తనయుడు రితీష్ రాథోడ్ శనివారం పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో జిల్లా స్థాయి నుండి 15 గ్రామాల జట్లు ఈ పోటీలలో పాల్గొనున్నాయి. కార్యక్ర మంలో బీజేపీ పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఐటీ, ఇండస్ట్రియల్ హబ్‌ను ఓర్వలేక ఆరోపణలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాకు ఐటీ, ఇండస్ట్రియల్ హబ్ రావడాన్ని బీఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారని అందుకే ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావుపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వేంపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటీ, ఇండస్ట్రియల్ హబ్కు భూములు ఇచ్చిన దళితులతోపాటు వేంపల్లి, ముల్కల్ల ముఖ్య నేతలు మాట్లాడారు. వేంపల్లి శివారులోని దళితులకు చెందిన 22 ఎకరాల భూమిని మంచిర్యాల మున్సిపల్ డంపియార్డుకు ఇచ్చే ప్రయత్నం చేసిందని తెలిపారు. దీంతో దళితులు సొంత డబ్బులతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రియల్ హబక్కు భూములు ఇచ్చినవారికి రూ.13.50 లక్షల పరిహారం, ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే మంజూరు చేయించారని వివరించారు. భూములు ఇవ్వడానికి నిరాకరించిన నలుగురిని పక్కన పెట్టుకుని రాజకీయం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే ఎన్‌హెచ్ 63లో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిలిచి ఎకరాకు రూ.50 లక్షల పరిహారం అందేలా చూడాలని సవాల్ చేశారు. సమావేశంలో వేంపల్లి, ముల్కల్ల గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీ దేగ బాపు, నాయకులు చింతపండు శ్రీనివాస్, వోలపు రమేశ్, త్రివేణి, దేగ రాజేందర్, మొగిలి తిరుపతి, తిరుసులు పాల్గొన్నారు.





## ఇసుక అక్రమ రవాణా కట్టడి

**కోటపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా అధికారుల అదేశాల మేరకు పార్పల్లిలో 63వ నంబర్ జాతీయరహదారిపై పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు సంయుక్తంగా చెక్పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. ఇసుక అక్రమ రవా ణాను అరికట్టేందుకు చెకోస్టులో మూడు షిఫ్టుల వారీగా అధికారులు విధులు నిర్వహిస్తారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఇసుక పాలసీపై సమీక్ష. . నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండలంలోని పార్పల్లి వద్ద జాతీయరహదారి మీదుగా కొల్లూర్ ఇసుకక్వారీ వాహనాలను తనిఖీ చేసి లారీ వివరాలు, లోడ్ ఎంతమేర తీసుకవెళ్తున్నారు డ్రైవర్ పేరును నమోదు చేసుకుంటున్నారు.

## శ్రామనేర్ శిబిరాన్ని జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మార్చి 3 నుంచి 9 వరకు నిర్వహించే బౌద్ధ ధమ్మ దీక్ష. శ్రామనేర్ శిబిరాన్ని జయప్రదం చేయాలని బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎస్ఐ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఏడు రోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బౌద్ధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాగూర్లోని దీక్ష భూమి బౌద్ధ గురువు బదంత్ ధమ్మ సారథి బుద్ధుడి ప్రవచనాలు, ధమ్మ బోధన చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్ఐ మండల అధ్యక్షుడు జైరాం ఉప్రే, ఎస్ఎస్ఓ ఆసిఫాబాద్ ఇన్చార్జి సందీప్, నాయకులు విలాస్, రాజేంద్రప్రసాద్, రోషన్, విజేయ్, శ్యాంరావు, దుర్గం ప్రశాంత్ పాల్గొన్నారు.

## అప్రమత్తమై.. ప్రాణాలు కాపాడి

**ముథోల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
బాసర గోదావరి నది బ్రిడ్జి పైనుంచి దూకేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని నిజా మాబాద్ జిల్లా యంచ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కాపాడి మానవత్వం చాటుకున్నారు. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం ధర్మారంకు చెందిన గంగాధర్ శనివారం గోదావరి బ్రిడ్జిపై నుంచి దూకేందుకు యత్నిస్తుండగా అటుగా వెళ్తున్న కవీంధర్, కిషోర్ అతన్ని కాపాడి బాసర పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థ లానికి చేరుకున్న పోలీసులు గంగాధర్ను విచారించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నిండు జీవితాన్ని కాపాడిన కవీంధర్, కిషోర్ను పలువురు అభినందించారు.



# రూ.4.90 కోట్ల పెండింగ్ ఎంపీ ల్యాడ్స్ విడుదల

**బిల్లుల చెల్లింపునకు అధికారుల కసరత్తు - కాంట్రాక్టర్లు, నాయకుల హర్షం**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గత ఎంపీ హయాంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి బిల్లుల కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్లు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. 17వ లోక్సభకు సంబంధించి మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న రూ.4.90 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా విడుదల చేసింది. వాటి చెల్లింపునకు జిల్లా ముఖ్య ప్రణాళికశాఖ విభాగం అధికారులు కసరత్తు ప్రారంభించారు. వారం, పది రోజుల్లో పనులు చేసిన వారందరికీ బిల్లులు అందించేలా చర్యలు చేపడుతున్నారు. కేంద్ర నిర్ణయంపై ఈ నిధులతో పనిచేసిన వారిలో హర్షం వ్యక్తమవుతోంది.

# నీటి యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
నీటి యాజమాన్య పద్ధతులతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో వాలంటరీ హైదరాబాద్ వారితో రైతులకు నీటి యాజమాన్య, వాటర్ షెడ్ మేనేజ్మెంట్‌పై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు నీటి యాజమాన్య పద్ధతులు పాటి స్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో పంటలు సాగు చేయడం వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తిరుపతి మాట్లాడారు తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలని దీనికోసం బిందు సేద్యం కుంపర్ల సేద్యం వంటి వాటిని ఉపయోగించడం ద్వారా పంటల్లో చీడపీడలా, రోగాల నివారణ సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**తిర్యాణి, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని మార్కగూడ పంచాయతీ పరిధిలోని వాడిగూడకు చెందిన పర్చకి జంగు (21) శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా పెందూర్ గూడకు చెందిన సిద్ధార్థ గిన్నెదరి నుంచి పెందూర్ గూడకు బయలుదేరాడు. సల్పాలగూడ వద్ద ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీకొట్టడంతో జంగుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని తండ్రి భుజంగరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు సమాజానికి దోహద పడాలి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు గొప్పగా చదువుకుని సమాజానికి దోహదపడాలని మంచిర్యాల డీఐఈవో కె. అంజయ్య సూచించారు. బెల్లంపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీవోఈ) కళాశాలను శనివారం సందర్శించారు. జే ఈ ఈ మెయిన్స్లో ఉత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. గొప్ప విజయాలు ఆత్మస్థైర్యం పెంచుతాయని తెలిపారు. సీవోఈ విద్యార్థులు పట్టుదలతో మరిన్ని మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి దోహద పడుతున్న ప్రిన్సిపాల్ దూట శ్రీధర్, అధ్యాపకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయాసాగర్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఒకరు..

**మామడ, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**



ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఆదర్శనగర్ గ్రామానికి చెందిన బర్కుంట లక్ష్మణ్ (33) తనకున్న ఎకరం భూమిలో సాగు చేయడంతో పాటు వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మనోవేదనకు గురయ్యాడు. శనివారం ఇంట్లోనే ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యకుడు రియాజ్ అహ్మద్**

**జైపూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
ఎస్టీపీపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ చూపాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ కోరారు. శనివారం ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్రావును కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్టీగ్ సంస్థ నుంచి కార్మికులకు రావాల్సిన సెటిల్మెంట్స్ చెల్లించాలన్నారు. పవర్మేక్ కంపెనీ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ స్థానికులకు అవకాశం కల్పించకుండా కక్షసాధింపుగా వ్యవహరిస్తోందన్నారు. ఫైర్ డిపార్టుమెంట్‌లో భూనిర్వాసితులు, ప్రభావిత గ్రామాల యువతకు అవకాశం కల్పించడంతో పాటు తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. 2016 నుంచి 2025 వరకు 8.33 బోనస్ చెల్లించే విధంగా చూడాలన్నారు. నైపుణ్యం లేని ఇంజినీర్లను నియమించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, అనుభవం ఉన్న ఇంజినీర్ల పర్యవేక్షణలో పనులు చేపట్టాలని కో రారు. హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, ఎస్టీపీపీ జనరల్ సెక్రెటరీ విక్రమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్రెడ్డి, ఉపాధ్యక్షులు చిప్పకుర్తి సంపత్, సాయికృష్ణరెడ్డి, ఆర్గనైజిగ్ సెక్రెటరీ నవీన్, ప్రచార కార్యదర్శి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర వాహనాలకే సెస్

**చెన్నూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ కోసం అటవీశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లో అంతరాష్ట్ర వాహనాల నుంచి సెస్ వసూలు చేయడం జరుగుతుందని చెన్నూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శివకుమార్ అన్నారు. స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. చెన్నూర్ మండలం కిష్టంపేట, కోటపల్లి మండలం పారుపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఫారెస్ట్ చెక్ పోస్టులపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. చెన్నూర్ ప్రాంత వాహనాలకు ఎలాంటి సెస్ వసూలు చేయమని స్పష్టం చేశారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి వచ్చే వాహనలతోపాటు కమర్షియల్ వాహనలకు నామమాత్రపు రుసుము వసూలు చేస్తామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫారెస్ట్ అధికారులకు సహకరించాలన్నారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## యువకుడిపై అడవి పంది దాడి

**బోథ్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**
అడవి పంది దాడిలో యువకుడు గాయపడిన ఘటన సోనాల మండలంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బాధితుడు పెట్రోల్ బంక్ నుండి సోనాల వైపు వెళుతుండగా బ్రిడ్జి దగ్గర ఉన్న అడవి పంది ఒక్కసారిగా దాడి చేయడంతో భయభ్రాంతులకు గురై దానిని ప్రతిఘటిస్తూ కేకలు వేయడంతో పారిపోయిందన్నారు. చిన్నపాటి గాయాలతో ఈ ప్రమాదం నుండి బయటపడ్డానని బాధితుడు తెలిపారు.



## కోర్టు ప్రాంగణంలో రక్తదాన శిబిరం

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యు డు వి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ట్ జడ్జి బోయ శ్రీనివాసులు, ఆయన సతీమణి శ్రీదేవి హాజరై రక్తదానం చేసి శిబిరం ప్రారంభించారు. సీనియర్ సివిల్ జడ్జీలు రామ్మోహన్రెడ్డి, సంపత్, నరసయ్య, ఏవో రామబ్రహ్మం, సాగరాచారి, మంజుల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, న్యాయవాదులు, ఇతర సిబ్బంది 38 మంది రక్తదానం చేశారు. లయన్స్ సభ్యులు వినయకుమార్, రెడ్ క్రాస్ కార్యదర్శి చందూరి మహేందర్, కాసర్ల శ్రీనివాస్, ఎడ్ల కిషన్ పాల్గొన్నారు.

## సోలార్ బ్యాటరీ దొంగల అరెస్ట్

**సిరికొండ, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని రాంపూర్ (బి) చెందిన మోరే అనంద్ రావ్ తన వ్యవసాయ చేను నుంచి సోలార్ ప్యానెల్ బ్యాటరీనీ దొంగతనాలు చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దర్యాప్తు చేపట్టారు అదే గ్రామానికి చెందిన పెందుర్ జంగు ఆదే తుకారాంను విచారణ చేసి అరెస్ట్ చేశారు 15 వేల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు ఈ నెల 10న పవార్ గోవింద్ చేను నుంచి దొంగతనం చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు దర్యాప్తు చేపట్టారు అయితే బొరింగూడ కు చెందిన ఉషన్ 17 స్పింకల్లరులు దొంగతనం చేయడం జరిగిందని అతడిని అరెస్టు చేశారు స్పింకర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివరాం తెలిపారు.వీటి విలువ సుమారు రూ.20,800 ఉంటుందని తెలిపారువీరిని రిమాండ్కు తరలించినట్లు ఎస్సై శివరాం తెలిపారు.

## మహిమ అంటూ మోసం

### రూ.5,600 నగదు కాజేత

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

తావిజ్ మహిమతో ఇంటిల్లిపాది ఆనందంతో ఉండటంతో పాటు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని నమ్మబలికి ఓ వ్యక్తి నుంచి నగదు కాజేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపిన వివరాల మేరకు నెల రోజుల క్రితం ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్నగర్కు చెందిన షేక్ అజారుద్దీన్కు మహారాష్ట్రకు చెందిన యాసిన్ అలియాస్ డొంగి బాబా జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం వద్ద పరిచయమయ్యాడు. తనలో అతీత శక్తులున్నాయని, తాను తావిజ్ ఇస్తే ఎలాంటి సమస్యలున్నా దూరమవుతాయని నమ్మించాడు. ఇందుకు కొంత డబ్బు ఖర్చవుతుందన్నాడు. అతని మాటలు నమ్మిన బాధితుడు రూ.5,600 నగదును అప్పగించాడు. దీంతో డొంగి బాబా రెండు పొట్లాలాలను తావిజుగా తయారు చేసి షేక్ అజారుద్దీన్కు అందించాడు. వీటిని నెల రోజుల పాటు పడుకునే సమయంలో తలకింద పెట్టుకోవాలని సూచించాడు. బాబా చెప్పిన విధంగా నెల రోజుల పాటు పాటించాడు. బాబా చెప్పిన విధంగా జరుగకపోగా పరిస్థితులు తారుమారు కావడంతో బాధితుడు శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

## కారు ఢీకొని యువకుడి మృతి

**బోథ్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**


మండలంలోని అంతర్ రాష్ట్ర రహదారి పైన శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన యువకుడు మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి కౌట సాకేరా గ్రామాల మధ్య కారు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న యువకుడు తీవ్ర గాయాల పాలై మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కోనప్పా.. ఏమైందప్పా..?

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో కోనేరు కోనప్ప స్టైలే వేరు. పార్టీ ఏదైనా డోంట్ కేర్.. జనంలో పర్సనల్ ఇమేజ్ పెంచుకోవడమే మన స్టైల్ అన్నట్టుగా ఉంటారట ఆయన. 2004లో మొదటిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారాయన. 2014లో బీఎస్పీ తరపున గెలిచి ఆ తర్వాత రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ పంచన చేరారు. అదే పార్టీ నుంచి 2018 ఎన్నికల్లో విజయం సాధించారు కోనప్ప. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి చేతిలో ఓటమిని చవిచూశారు. అయితే ఆ ఎన్నికల్లో ఇక్కడ బీఎస్పీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్కు 44వేల 646 ఓట్లు వచ్చాయి. ఆయన ఓట్లు చీల్చడం వల్లే ఓడిపోయానని ఫిక్స్ అయిన కోనప్ప తన ఓటమికి కారణం అయిన ప్రవీణ్ కుమార్ను బీఆర్ఎస్లో చేర్చుకోవడాన్ని నిరసిస్తూ కారు దిగేశారు. లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారాయన. చేరడం వరకు ఓకేగానీ ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఓటమి తర్వాత కాంగ్రెస్తో కూడా టచ్ మీ నాట్ అన్నట్టుగా ఉంటున్నారట. అప్పటి నుంచి మళ్లీ కండువా మార్చేస్తారా..అనే ఊహగానాలు నడుస్తూనే ఉన్నాయి.

కాంగ్రెస్లో కోనప్పకు తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందని అంటున్నారు. ఎందుకంటే ఇక్కడ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి రావి శ్రీనివాస్ కోనప్పకు మేనల్లుడే. ఇక లోక్సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, సిర్పూర్ నియోజకవర్గం నాయకుడు దండే విఠల్, హస్తం పార్టీలో చేరారు. ఇక అప్పటి నుంచి సిర్పూర్లో తన ప్రాధాన్యత తగ్గిపోయినట్టు ఫీలవుతున్నారట కోనప్ప. ఎమ్మెల్సీకి అధికారిక ప్రోటోకాల్, నియోజకవర్గ ఇన్చార్జ్కు పార్టీ ప్రొటోకాల్ ఉండగా తాను మాత్రం నామ మాత్రంగా మిగిలిపోయానని కోనప్ప ఫీలవుతున్నట్టు తెలుస్తోంది. పైగా డీసీసీ అధ్యక్షులుగా వేరే వాళ్లు ఉండడంతో ఆయన వర్గానికి అసలు గుర్తింపే లేకుండా పోయిందని అంటున్నారు. ఇవే కాకుండా తాను బీఆర్ఎస్లో ఉన్నప్పుడు కష్టపడి సాధించిన బ్రిడ్జి నిర్మాణ అనుమతులు,రోడ్ల నిర్మాణాలను ప్రస్తుతం పెత్తనం చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు రద్దు చేయించారంటూ సంచలన ఆరోపణలు చేశారాయన. ఈ క్రమంలోనే ఎన్నికలొస్తే స్వతంత్రంగా బరిలో నిలస్తానంటూ చేసిన తాజా కామెంట్స్ అధికార పార్టీలో కలకలం రేపుతున్నాయి. తాడోపేడో తేల్చుకోవడం కోసం అలా మాట్లాడారా.. లేక పార్టీలో ఉండకూడదని డిసైడ్ అయ్యారా అనే చర్చ నడుస్తోంది ఉమ్మడి జిల్లాలో ప్రత్యక్షంగా బీజేపీ, పరోక్షంగా కాంగ్రెస్ నేతలపై కోనప్ప ఆరోపణలు చేయడమే కాదు ఎవ్వరొస్తే వారిని నిలదీయండని పిలుపునివ్వడంతో మాజీ ఎమ్మెల్యే దారెటు అనేది ఆసక్తికరంగా మారింది. పనుల కోసం అధికారుల దగ్గరికి ఆయన తీసుకెళ్ళే ఫైల్స్ పక్కకుపోవడం, మంజూరు చేయించిన పనులు సైతం రద్దు చేయడం లాంటి పరిణామాలతోనే కోనప్ప అలా ఒక నిర్ణయానికి వచ్చి ఉండవచ్చని అంటున్నారు. తనకు గిట్టని వారి ప్రాధాన్యం పార్టీలో పెరగడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారన్నది సమాచారం. పోనీ.. ఇప్పుడు తిరిగి బీఆర్ఎస్లో చేరదామంటే అక్కడ తన ఓటమికి కారణం అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. కాంగ్రెస్లో సైతం కొనసాగే పరిస్థితి లేదు. అందుకే ఇండిపెండెంట్ మాటలు వచ్చి ఉండవచ్చని అంటున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన మనుషుల్ని స్వతంత్రులుగా నిలబెట్టి గెలిపించుకుని సత్తా చాటే ప్లాన్లో ఉన్నట్టు తెలుస్తోంది. అది జరగాలంటే ఆయన కాంగ్రెస్ నుంచి బయటికి రావాల్సి ఉంటుంది. దీంతో కోనప్ప నెక్ట్స్ స్టెప్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీయ వర్గాలు.



### కోనేరు కోనప్పకు
## కోపం వచ్చిందా..?

- ఆర్ఎస్ బీఆర్ఎస్లో చేరాక కారు దిగిన కోనప్ప
- లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కండువా..
- కొన్నాళ్ళ తర్వాత కాంగ్రెస్తో టచ్ మీ నాట్
- కాంగ్రెస్కు రాజీనామా చేస్తారన్న ఊహాగానాలు
- ఎమ్మెల్సీ దండే విఠల్ రాకతో ప్రాధాన్యం తగ్గిందా?
- నామ మాత్రంగా మిగిలిపోయానన్న ఫీలింగ్..
- ఎన్నికలొస్తే స్వతంత్రంగా బరిలో నిలబడతా
- కాంగ్రెస్లో కోనప్ప వ్యాఖ్యల కలకలం..
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన మనుషుల్ని స్వతంత్రులుగా నిలబెట్టి సత్తా చాటుతా..

# ఈ నెల 17 నుంచి విద్యార్థులకు కంటి పరీక్షలు



### మంచిర్యాల డీఎంహెచ్వో హరీశ్‌రాజ్

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఈ నెల 17 నుంచి మార్చి 5వ తేదీ వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ తెలిపారు. శనివారం జిల్లా వైద్యాధికార్యాలయంలో విద్య, వైద్య శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. మొదటి విడుతలో 2024-ఏప్రిల్లో 164 గురుకులాల్లో 11,949 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశామన్నారు. ఇందులో 449 మంది విద్యార్థులకు కంటి సమస్యలు గుర్తించినట్లు తెలిపారు. 2024-ఆగస్టులో నిర్వహించిన రెండో విడుతలో 568 ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా, 694 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి రికార్డు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు విడుతల్లో గుర్తించిన పిల్లలకు వైద్యులు సరిత రాథోడ్, చంద్రబాన్, శిల్ప, జిల్లా అప్తాల్మిక్ అధికారి శంకర్ భాసర్ రెడ్డి, జిల్లా కంటి వైద్యాధికారి డాక్టర్ యశ్వంతరావు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

## జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి రైతుల పడిగాపులు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

జిల్లాల్లో పత్తి కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు పరేషాన్ అవుతున్నారు. సర్వర్ డౌన్ పేరిట సీసీఐ సుమారు పది రోజులుగా కొనుగోళ్లకు బ్రేక్ వేయగా, పత్తి వాహనాలతో జిన్నింగ్ మిల్లుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఏ జిన్నింగ్ మిల్లు వద్ద చూసినా వందల సంఖ్యలో వాహనాల వరుసలు కనిపిస్తున్నాయి. ఒక్కో వాహనానికి రోజుకు రూ. 1000 నుంచి రూ. 1200 దాకా వెయిటింగ్ చార్జీలు భరించాల్సి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సీసీఐ కొనుగోళ్ల లక్ష్యం పూర్తయ్యిందని, సోమవారం నుంచి సీసీఐ కొనుగోళ్లు ఉండబోవని వార్తలు వస్తున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



## సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యా యి. కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో కార్మెల్ హైస్కూల్, ఉషోదయ, కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు ఇంగ్లిష్ పరీక్ష కు 122 మందికి 122 మంది హాజరయ్యారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరిగింది. గంట ముందే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. తనిఖీ చేసిన తర్వాతనే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించారు. మార్చి 18 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

## డీఎస్సీ-2008 అభ్యర్థులకు పోస్టింగ్

**మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**


ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న డీఎస్సీ-2008లో ఎస్జీటీగా ఎంపికైన బీఈడీ అభ్యర్థులకు ఎట్టికేలకు కొలువులు దక్కాయి. 16 ఏళ్లుగా పోస్టింగ్ కోసం పోరాటం చేశారు. ఎట్టేలకు కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం వారికి కాంట్రాక్టు ఎస్జీటీలుగా అవకాశం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర విద్యశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా డీఈవో కార్యాలయంలో ఇన్చార్జి డీఈవో లలిత పర్యవేక్షణలో శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. 14 మందిలో 12 మంది కౌన్సెలింగ్కు హాజరయ్యారు. జన్నారం-3, వేమనపల్లిలో ఐదుగురికి, కోటపల్లి, భీమిని, చెన్నూర్, భీమారం మండలాల్లో ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక్కరికి పోస్టుల కేటాయించారు. వీరికి రూ.31,040 వేతనం ఇస్తారు. ఏటా తమ ఒప్పందాన్ని రెన్యువల్ చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




# ఓటీటీలో అకట్టుకుంటున్న అమలాపాల్

## టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు

అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడిరది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.



# బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చిన శ్రీలీల



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత 'ధమాకా' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుని క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది.ఆ తర్వాత టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుని తన నటనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. కానీ వరుస ఫ్లాప్స్ అందుకోవడంతో కొద్ది రోజులు సినిమాలకు దూరం అయింది. మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి వరుస అవకాశాలతో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. గత ఏడాది 'పుష్ప-2'లో ఐటమ్ సాంగ్ చేసి తన డాన్సింగ్ క్వీన్‌గా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ సరసన ఎణ-12లో హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ అమ్మడు బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇవ్వనున్నట్లు గత కొద్ది కాలంగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. కానీ అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఈ క్రమంలో.. తాజాగా, శ్రీలీల అంతా అనుకుంటున్నట్లుగానే బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఈ మేరకు ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసి బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. అయితే ఇందులో కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తుండగా..రొమాంటిక్ ఫిల్మ్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు టైటిల్ ఫిక్స్ చేయనప్పటికీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కార్తీక్ ఆర్యన్ ట్విట్టర్ ద్వారా షేర్ చేశారు. ఇందులో భారీ గడ్డంతో, పొడవాటి జుట్టుతో గుర్తుపట్టలేనంతగా మారి పోయి కనిపించాడు. ఈ వీడియో లో శ్రీలీల, కార్తీక్ ఆర్యన్ రొమాన్స్‌తో రెచ్చిపోయారు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ హైప్ పెంచుతోంది. అయితే ఈ మూవీ ఈ ఏడాది దీపావళి విడుదల కాబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం శ్రీలీల పోస్ట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అది చూసిన వారంతా షాక్ అవుతూ హిట్స్ అందుకుంటున్న హీరోతో మొదటి చాన్స్ వచ్చింది ఇక బాలీవుడ్‌ను షేక్ చేస్తుందని అభిప్రాయపడుతున్నారు.

# రష్మికపై కన్నడిగుల మండిపాటు

సొంత ఊరు చెప్పుకోవటానికి ఏంటి సమస్య? పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప-2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు. ''నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది'' అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక.



# తొలి దర్శకత్వంలోనే 100 కోట్ల గ్రాస్..

ఇవాళ సినిమాలు సాధించిన కలెక్షన్స్‌తోనే వాటి సక్సెస్ రేట్‌ను బేరీజు వేస్తున్నారు. నంబర్ ఆఫ్ డేస్‌తో సంబంధం లేకుండా ఆడినన్ని రోజులు ఎంత గ్రాస్ వచ్చిందో చెబుతూ, వాటినే పోస్టర్స్ గా వేసి సినిమా సక్సెస్ కు గీటురాయిగా చెప్పుకుంటున్నారు. శనివారం దర్శకుడు బుచ్చిబాబు సానా బర్త్ డే. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన సానా బుచ్చిబాబు 2021లో 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. తెలుగులో తొలి చిత్రంతోనే వంద కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసిన దర్శకుడిగా బుచ్చిబాబు సానా రికార్డ్ సృష్టించారు. సానా బుచ్చిబాబు తెరకెక్కించిన 'ఉప్పెన' చిత్రంతో హీరోగా చిరంజీవి మేనల్లుడు వైష్ణవ్ తేజ్, హీరోయిన్ గా కృతీశెట్టి తెలుగు తెరకు పరిచయం అయ్యారు. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి హీరోయిన్ తండ్రిగా కీలక పాత్రను చేశారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తొలి చిత్రంతోనే గ్రాండ్ విక్టరీని వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి, సానా బుచ్చిబాబు అందుకున్నారు. అంతేకాదు... ఈ సినిమా ఆ యేడాది ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. 'ఉప్పెన' గ్రాండ్ విక్టరీ తర్వాత ఎన్టీఆర్‌తో సానా బుచ్చిబాబు సినిమా ఉంటుందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. అతనితో పలువురు స్టార్ హీరోలు సైతం సినిమాలు చేయడానికి ఆసక్తి చూపించారని అనుకున్నారు. అయితే సానా బుచ్చిబాబు మాత్రం రామ్ చరణ్‌తో మూవీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ రకంగా ఇప్పుడు రామ్ చరణ్ 16వ చిత్రాన్ని సానా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు.

# రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి ..


యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసింది మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది.



# ఫస్ట్ నటించిన హీరోతోనే..



తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో వరుస సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయింది. ఒకప్పుడు ఆమె టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. అందం, అమాయకత్వం.. అంతకు మించిన అల్లరితనంతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తన ఫస్ట్ మూవీ హీరోను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ మరెవరో కాదు.. జెనీలియా. 1987 ఆగస్ట్ 5న ముంబైలో జన్మించిన ఈ అమ్మడు తురేఅ మేరీ కసమ్ (నువ్వే కావాలి రీమేక్) సినిమాతో కథానాయికగా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో బీటౌన్ స్టార్ రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించాడు. ఈ సినిమా సమయంలోనే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. వీరిద్దరు పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో సిద్ధార్థ్ నటించిన బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా తర్వాత తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుని తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. సిద్ధార్థ్ హీరోగా నటించిన బొమ్మరిల్లు సినిమాతో జెనీలియా క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇందులో తన అద్భుతమైన నటనతో మెప్పించింది. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుంది.



ప్రేమ విఫలం కావడం, కుటుంబ కలహాలు, చదువులో రాణించకపోవడం, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడం.. తదితర కారణాలతో ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారి సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం చూపక పోగా.. వారి పిల్లలు, కుటుంబ సభ్యులు అనాథలుగా మారుతున్నారు.
ఒక్క క్షణం ఆలోచించగలిగితే ఆత్మహత్య ఆలోచనలను దూరం చేసుకోవచ్చు. అన్ని సమస్యలకు సూసాడ్ అనేది పరిష్కార మార్గం కాదు. పైగా తమవారిని, తమను నమ్ముకున్న వారిని మరింత కష్టాల్లోకి నెడుతుంది.

- వెబ్ డెస్క్, ప్రభాతసమాచారం

# సూసైడ్!
## కాదు పరిష్కారం

- మానసిక ఆందోళనలో యువతరం
- ఆలోచనలను దూరం చేస్తున్న సెల్ ఫోన్ గేమ్స్
- ప్రేమలు, చిన్న చిన్న తగాదాలతో మనస్తాపం
- ఏ చిన్న సమస్యను తట్టుకోలేని టెంపర్‌మెంట్
- పేరెంట్స్‌తో అటాచ్‌మెంట్ తగ్గడంతోనే సమస్య
- టీనేజ్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలపై ఆందోళన



1 ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడు. మాయమాటలతో అభం శుభ తెలియని భాలికను ట్రాప్ చేశాడు. అతని మాటలు నమ్మిన ఆ మైనర్ ఇంట్లో నుంచి పారిపోయింది. దీంతో ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.

2 మహబూబాబాద్ జిల్లాలోని ఓ మండలానికి చెందిన తొమ్మిదేండ్ల బాలుడికి ఆన్‌లైన్ క్లాసుల కోసం తండ్రి సెల్‌ఫోన్ కొనిచ్చాడు. దానికి బ్యాంక్ అకౌంట్ లింక్ చేసి.. వడ్లు అమ్మగా వచ్చిన రూ.2 లక్షలు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌తో తండ్రి అకౌంట్ నుంచి పోగొట్టాడు.

3 సూర్యాపేటలో ఈ మధ్యనే ఓ డిగ్రీ స్టూడెంట్ సూసైడ్ చేసుకున్నాడు. తల్లిదండ్రులు టెంపుల్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని టైమ్‌లో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గుడి నుంచి వచ్చిన పేరెంట్స్ కొడుకు మృతదేహం చూసి కన్నీరుమున్నీరయ్యారు.


4 రంగారెడ్డి జిల్లా మీర్‌పేట సర్వోదయ నగర్‌లో మరో ఘటన జరిగింది. తండ్రి మందలించాడని పదో తరగతి చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మొబైల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుతుంటే వద్దని వారించినందుకు మనోవేదనతో ప్రాణాలు తీసుకున్నాడు.

...ఇవే కాకుండా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాలకు గురై చాలా మంది చనిపోతున్నారు. చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్య చేసుకుని.. తల్లిదండ్రులకు, అయినవారికి కడుపుకోత మిగుల్చుతున్నారు.



### పెరిగిన యువత ఆత్మహత్యలు

ఆధునిక జీవన విధానంలో పిల్లలపై తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయతలు కొరవడటం, వారి కోసం సరైన సమయాన్ని వెచ్చించలేకపోవడం, పిల్లలు ఏమి చేస్తున్నారో పట్టించుకునే సమయం లేకపోవడంతో చాలామంది మానసిక సంఘర్షణకులోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో టీనేజ్, 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు వారే ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు క్రైం రికార్డుల ద్వారా వెల్లడవుతోంది. రోడ్డు యాక్సిడెంట్ల మరణాల తర్వాత రెండో స్థానంలో సూసైడ్స్ ఉంటున్నాయి. తాజాగా ఆన్‌లైన్‌కు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేసులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి.



### సంకేతాలు తెలుసుకోవచ్చు..

ఆత్మహత్యకు పాల్పడాలనుకునే వారిని ముందుగా గుర్తించవచ్చంటున్నారు మానసిన నిపుణులు. డల్‌గా ఉండటం, ఇతరులతో కలవకపోవడం, ఏకాంతంగా గడపడం, ఆకలి, నిద్ర లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం.. విషాద భరితమైన సీరియల్స్ చూడటం, జోక్స్ వచ్చినా స్పందించక పోవడం వంటి లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. అలాంటి వారు తమ మనస్సులోని బాధను ఎదుటి వారితో చెప్పుకోవడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందంటున్నారు. "నాకు చనిపోవాలని ఉంది.. ఈ జీవితం ఎందుకు.. ఏమీ సాధించలేక పోతున్నా" అని సన్నిహితుల వద్ద పదేపదే అనడం. ఆల్కహాల్ ఎక్కువగా సేవించడం, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ చెట్టుకు ఢీకొట్టడం వంటివి చేస్తుంటారని చెపుతున్నారు.

### టీనేజ్‌లోనే ఫోన్‌కు బానిసలు

ఓ కుటుంబం హోటల్లో డిన్నర్‌కు వెళ్లింద నుకోండి. అక్కడ సహజంగా తల్లిదండ్రులు చేసే పని ఏంటంటే.. ఆర్డర్ చేసిన ఫుడ్ వచ్చే దాకా సెల్ ఫోన్లు తీసి చూసుకోవడం. అలాగే, పక్కనున్న పిల్లలకు కూడా ట్యాబ్‌లు ఇచ్చేస్తారు. అందులో ఓ వీడియోనో, లేకపోతే ఏదైనా గేమ్ ప్లే అవుతూ ఉంటుంది. కొన్ని సార్లు భోజనం చేసేటప్పుడు కూడా సెల్ ఫోన్‌ను పదే పదే చూస్తుంటారు. తినేటప్పుడు పిల్లల దగ్గరి నుంచి సెల్‌ఫోన్ తీసుకోవడానికి ట్రై చేస్తే.. వారు గోల గోల చేసేస్తారు. ఇది కచ్చితంగా తల్లిదండ్రులదే తప్పు. పిల్లలకు టైంపాస్ కావడానికి ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వడంలో తల్లిదండ్రుల అలసత్వం ఉంది. (దాన్ని డిపెండెన్సీ సిండ్రోమ్ అంటారు) ఇది హోటల్‌కే పరిమితం కాదు.. చాలా మంది ఇండ్లలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతూ ఉంటుంది.

### యువతలో సమస్యలు

గతంలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడే వారు. కానీ, నేడు ప్రేమ విఫలమవడం.. చదువులో రాణించలేక పోవడం.. మానసిక ఒత్తిడి.. నవ దంపతుల్లో సర్దుబాటు సమస్యలు వంటి కారణాలతో యువతీ, యువకులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

### మానసిక ఆందోళన

ఆత్మహత్య ఆలోచన.. ఒక మానసిక సమస్యే అంటున్నారు డాక్టర్లు. అట్లాంటి వారికి జీవితం విలువ తెలియజేయాలి. చనిపోయేందుకు దారికాదు... బతికేందుకు మార్గం చూపించాలంటున్నారు. స్టూడెంట్స్ సూసైడ్‌కు దారితీసే పరిస్థితులను అధిగమించేలా స్కూళ్లు, కాలేజీల్లో కౌన్సెలింగ్ సెంటర్ల వంటివి ఏర్పాటు చేస్తే మేలంటున్నారు మానసిక వైద్య నిపుణులు.

ప్రభాత సమాచారం Digital Edition
ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వార్తలు
11 | ఆదివారం । 16 ఫిబ్రవరి । 2025
https: epaper.prabhathasamacharam.com


# జెండా మోసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది






- ప్రజా ప్రభుత్వంపై వస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలి
- ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

ప్రజాసేవే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపు నిచ్చారు. శనివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. సిరి సంపదలు కలిగిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కుటుంబ పాలనను ప్రజల్లో తీసుకెళ్లి ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. దేశంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న విధానాలను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ పార్టీపై, ప్రజా ప్రభుత్వం వస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్, పెంబి, కడెం, దస్తురాబాద్ మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. క

## నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరుతో
# ఫేక్ ఫేస్‌బుక్ ఖాతా




**నిర్మల్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇంతకాలం పోలీసు అధికారులను టార్గెట్ చేసిన చోరులు.. తాజాగా జిల్లా కలెక్టర్లను ఎంచుకున్నారు. నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్స్ ఓపెన్ చేసి డబ్బులు పంపాలంటూ రిక్వెస్టులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. అయితే కలెక్టర్ తన పేరుతో ఉన్న నకిలీ ఫేస్ బుక్ ఖాతాలను నమ్మవద్దని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో కొందరు నకిలీ ఫేస్బుక్ ఖాతాలను సృష్టించారని, ఆయా ఫేస్‌బుక్ ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పేరుతో, ఫోటోలతో ఉన్న ఫేస్ బుక్ ఖాతాలు నకిలీవని, ఈ నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలపై ఇప్పటికే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ నకిలీ సోషల్ మీడియా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# డిజిటలైజేషన్‌తో రికార్డులు మరింత భద్రం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

కోర్టు దస్త్రాలను డిజిటలైజేషన్ చేయడం వల్ల అవి మరింత భద్రంగా ఉండి, ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులో ఉంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు పేర్కొ న్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా కోర్టులోని అన్ని దస్త్రాలను డిజిటలైజేషన్ చేసే కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం కోర్టు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా కోర్టులో మొదటిసారి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రమీల జైన్, డిఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, జిల్లా



అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్పీ సురేందర్రావు, డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, జిల్లా క్షయ నివారణ అధికారి సుమలత, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్ పాల్గొన్నారు.

# 17ఏళ్ల కల.. నెరవేరిన వేళ

## డీఎస్సీ-2008 అభ్యర్థులకు పోస్టింగ్
## హైకోర్టు ఉత్తర్వులతో కాంట్రాక్ట్ టీచర్ కొలువు
## అభ్యర్థుల్లో ఆనందోత్సాహాలు
## - జిల్లాలో 10 మందికి ప్రయోజనం



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

2008-డీఎస్సీ బీఎడ్ అభ్యర్థుల న్యాయ పోరాటం ఫలించింది. ఎట్టకేలకు కాంట్రాక్ట్ కొలువు దక్కింది. రెండు, మూడు నెలల క్రితం అభ్యర్థుల సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారులు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే ప్రక్రియ పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుంచి వీరికి పోస్టింగ్ విషయంలో గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో జాప్యం అయింది. దీంతో సదరు అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఈ నెల 17వ తేదీలోగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించింది. దీంతో విద్యాశాఖ అధికారులు ఆగమేఘాల మీద నియామక ప్రక్రియ చేపట్టారు. అభ్యర్థులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించి నియామక పత్రాలు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 74 మందికి ప్రయోజనం చేకూరగా ఆదిలా బాద్ జిల్లాలో 10 మంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది కౌన్సెలింగ్కు హాజరుకాగా వారికి వివిధ పాఠశాలల్లో పోస్టింగ్ కల్పించారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారిలో హర్షం వ్యక్తమవుతుంది. కాంట్రాక్ట్ పద్ధతిలోనైనా ప్రభుత్వ కొలువు దక్కడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా వీరికి డీఈవో ప్రణీత నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యాలయ ఉద్యోగులు తుషార్, సతీష్, సాయితేజ, గోవర్ధన్ ఇందులో పాల్గొన్నారు.

## అందుబాటులోకి మరో రెండు
# ఎస్‌డీఆర్ఎఫ్ వాహనాలు




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

విపత్తు సమయాల్లో బాధితులను త్వరితగతిన సురక్షిత ప్రాంతాలకు తరలించేందు కోసం ఆదిలాబాద్ ఫైర్‌స్టేషన్‌కు ఒక బస్సు, ట్రక్ మంజూరైంది. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఫైర్‌స్టేషన్‌లో జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి సురేశ్ కుమార్ శనివారం వాటిని ప్రారంభించారు. పని తీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపత్తు సమయంలో సామగ్రితో పాటు ఇతర వస్తువులను తరలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ఫైర్ స్టేషన్లకు వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేందుకు ఇవి ఎంతగానో దోహదపడుతాయన్నారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో
# చెన్నూర్ వాసికి చోటు

**చెన్నూర్, ఫిబ్రవరి 15 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన ఏల్పుల పోచం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించుకొని చరిత్ర సృష్టించాడు. చెన్నూరుకు చెందిన పోచం కశ్మీర్ టు కన్య కుమారి వరకు లైవ్ డ్రాయింగ్ పూర్తి చేసి చరిత్ర సృష్టించాడు. చిత్రకళ ద్వారా ప్రాచీన వారసత్వ సంపదను, ప్రకృతి అందాలను తన చిత్రకళ ద్వారా లైవ్‌లో అధ్యయనం చేసి తనకంటూ ఒక చరిత్ర సృష్టించాడు. చిత్రకారుడిగా అరుదైన చరిత్ర సృష్టించిన పోచం కష్టాన్ని గుర్తించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ శనివారం హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్‌లో జరిగిన ఇండియా బుక్ ఆఫీస్ లో అవార్డును అందుకున్నారు. ఆవార్డు రావడం పట్ల తన గురువైన రాజు యాదవ్, సత్యనారాయణ, శ్రేయోభిలాషులకు పోచం కృతజ్ఞతలు తెలిపారు.

